నేడు బీఆర్ఎస్ దీక్షా దివస్

- హాజరు కానున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పెద్ద సంఖ్యలో తరలి రానున్న పార్టీ శ్రేణులు
- భారీగా ఏర్పాట్లు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న దీక్షా దివస్‌కు నాయకులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా నలు మూలల నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలి వస్తున్నందున అందుకు తగ్గట్టు టెంట్లు, మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారు. తెలంగాణ భవన్ ముందు భాగంలో వెయ్యి మంది కూర్చుండేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీక్షా శిబిరానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ దేశపత్తి శ్రీనివాస్ హాజరు కానున్నారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు శుక్రవారం ఉదయం తొమ్మిదిన్నర గంటల వరకు దీక్షా స్థలికి చేరుకోవాలని జిల్లా పార్టీ సూచించింది. పది గంటలకు దీక్ష ప్రారంభం కానుంది. కరీంనగర్‌లో దీక్షకు హాజరైన అనంతరం కేటీఆర్ సిరిసిల్లకు ఉదయం 11గంటలకు

జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ దీక్షకు సిద్ధమవుతున్న వేదిక

చేరుకుంటారు. అనంతరం దీక్ష దివస్‌నుద్దేశించి ప్రసంగిస్తారు.

ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు

దీక్షా దివస్ కోసం చేస్తున్న ఏర్పాట్లను పార్టీ నాయకులు గురువారం పరిశీలించారు. దీక్షా శిబిరం విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ప్రెస్‌మీట్ పెట్టి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అనంతరం పార్టీ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాయకులు ప్రవీణ్, రామ్మోహన్ తదితర నాయకులంతా ఏర్పాట్లను పరిశీలించారు. దీక్షా దివస్ సందర్భంగా అన్ని మండలాల్లో గురువారం ఆయా మండలాధ్యక్షులు ప్రెస్ మీట్‌లు పెట్టి కార్యక్రమాన్ని విజయంతం చేయాలని పిలుపు నిచ్చారు. గ్రామ గ్రామాన పర్యటిస్తూ కార్యకర్తలను సమీకరిస్తున్నారు. దీక్షకు ముందు జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్దగల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేస్తారు. పాత బస్టాండ్‌లోని అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన తర్వాత పార్టీ శ్రేణులంతా తెలంగాణ భవన్‌కు చేరుకుని దీక్షలో పాల్గొంటారు.

అబద్ధాలకు కేరాఫ్ రేవంత్‌రెడ్డి

- ఆది, కటకం విమర్శలు అర్థరహితం
- దీక్షా దివస్‌ను విజయవంతం చేద్దాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పక్కన పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 28: అబద్ధాలకు కేరాఫ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయకుండా కేసీఆర్, కేటీఆర్‌పై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్, అభివృద్ధిలో తెలంగాణను అగ్రభాగాన నిలిపిన కేటీఆర్‌ను విమర్శిస్తే ప్రజల చేతుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల హామీలను అమలుచేయకుండా అబద్ధం అనే పదాన్ని ఇంటిపేరుగా మార్చుకున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సీఎంకు కనీస గౌరవమివ్వడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును ఏవిధంగా జైలుకు పంపాలా అన్న ఆలోచనలో ఉన్నాడని ఆరోపించారు. రాష్ట్రస్థాయి నాయకుల నుంచి సిరిసిల్ల నియోజకవర్గం వరకు అందరి విధానాలు అలాగే ఉన్నాయన్నారు. కోర్టు కేసులు, పోలీసులకు ఫిర్యాదులు మానుకుని కనీసం సొంత పార్టీ నాయకులకైనా సహాయం చేయాలని సూచించారు. కేటీఆర్ జిల్లాను రాష్ట్రంలోనే అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిపాడన్నారు. చావు తప్పి కన్ను లొట్టబోయిన తరహాలో గెలిచిన ఆది శ్రీనివాస్ కూడా కేటీఆర్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వేములవాడకు ఇచ్చిన హామీలు అమలుచేసిన తరువాత కేటీఆర్ గురించి మాట్లాడాలని హితవు పలికారు. కటకం మృత్యుంజయం దేశంలో ఎన్ని పార్టీలు ఉన్నాయో అన్ని పార్టీలు మారిన వ్యక్తి అని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్లను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిపారని, కేటీఆర్ గొప్పతనం గురించి జిల్లా ప్రజలందరూ చెబుతారన్నారు. ఏడాది పాలన మీరు చేసిన అభివృద్ధి, గత ప్రభుత్వంలో మేం చేసిన అభివృద్ధిపై చర్చించుకుందామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి ఎవరి సత్తా ఏంటో తేల్చుకుందామన్నారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ నేతల దురహంకార మాటలను ఎండగడతామన్నారు. నేడు సిరిసిల్లలో నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతలు కటకం మృత్యుంజయం, సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణగౌడ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై చేసిన విమర్శలు అర్థరహితమన్నారు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న భాష చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. కేసీఆర్‌పై ఇష్టానుసారంగా ఉపయోగిస్తున్న భాష విచారకరమన్నారు. జిల్లా ఇచ్చినంత మాత్రాన అభివృద్ధి జరిగినట్లా అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. ఒక్కసారి సిరిసిల్ల పట్టణంలో తిరిగితే జరిగిన అభివృద్ధి కండ్లకు కనిపిస్తుందన్నారు. కేంద్ర స్థాయిలో సిరిసిల్ల మున్సిపాలిటీకి అవార్డులు వచ్చాయంటే కేటీఆర్ కృషితోనే అని చెప్పారు. సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ ఉంటే వేములవాడలో ఏర్పాటుచేయడంపై తాము అభ్యంతరం వ్యక్తం చేశామన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. నేడు సిరిసిల్లలో నిర్వహిస్తున్న దీక్షా దివస్‌లో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, బండ నర్సయ్య యాదవ్, కుంబాల మాల్లారెడ్డి, అడ్డగట్ల మురళి, గుండ్లపల్లి పూర్ణచందర్, పోచవేని ఎల్లయ్య యాదవ్, మాట్ల మదు, ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, గుగులోతు సురేశ్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి

దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి

- బీఆర్ఎస్ ఇల్లంతకుంట మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి

ఇల్లంతకుంట, నవంబర్ 28 : నేడు నిర్వహించే దీక్షా దివస్‌లో బీఆర్ఎస్ మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నేడు అలుగునూరులో జరిగే దీక్షా దివస్‌కు బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయంవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని కనుమరుగు చేయడం ఎవరి సాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు ఒగ్గు సర్సయ్య, కట్ట వెంకట్‌రెడ్డి, ఉడుతుల వెంకన్న, కేవీఎన్ రెడ్డి, మీసరగండ్ల అనిల్, ఎండ్ర చందన్, తదితరులున్నారు.

సుదీర్ఘ పోరాటం ద్వారా స్వరాష్ట్రం సాధించిన కేసీఆర్

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణహరి, నేతలు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 28: 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ స్వరాష్ట్రం సాధించారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి అన్నారు. మండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ కార్యాలయంలో మండల నేతలు, ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో చేపట్టనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు సుదీర్ఘ పోరాటం చేసిన కేసీఆర్ చరిత్రను ఎవరూ మార్చలేరని తెలిపారు. ఈ సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, నేతలు గుళ్ల పల్లి నర్సింహా రెడ్డి, నేవూరి వెంకట్ రెడ్డి, అప్సర్ ఉన్నీస, అజ్జు, సందీప్, సుధాకర్ రావు, బాల్‌రెడ్డి, ఎడ్ల లక్ష్మణ్, జబ్బార్, దేవరాజు, నాగరాజు, సీత్యానాయక్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అహల్యబాయి హోల్కర్

అహల్య జీవిత పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సమరసత వేదిక ప్రతినిధులు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : మహిళా సాధికారత కోసం విశేష కృషి చేసిన అహల్యాబాయి హోల్కర్ భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకమని అఖిలభారత సమరసా కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తక్షశిలా పాఠశాలలో అహల్యాబాయి జయంతిని పురస్కరించుకుని ఆమె జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇక్కడ ప్రముఖ పిల్లల వైద్యుడు జీ సురేంద్ర బాబు, కౌన్సిలర్ గూడూరి భాస్కర్, ప్రతినిదులు కోడం రవి, రమేశ్, చారి, సంతోష్, పవన్, కరుణాకర్, విద్యార్థులు, ఉపాధ్యాయులున్నారు.

నూతన వాహనాల కొనుగోలు

సిరిసిల్ల టౌన్, నవంబర్ 28: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పారిశుధ్య విభాగంలో మరిన్ని మెరుగైన సేవల కోసం రూ.50 లక్షలతో 5 ట్రాక్టర్లు కొనుగోలు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ తెలిపారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వాహన సేవలను ఆమె కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.50లక్షల వ్యయంతో వాహనాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. పట్టణంలో పారిశుధ్య సేవలను మెరుగుపరచడంలో భాగంగా సదరు వాహనాలను వినియోగించనున్నట్లు చెప్పారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ లావణ్య, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, వేముల రవి, ఆకుల కృష్ణ, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, నాయకుడు నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, తదితరులున్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

బోయినపల్లి, నవంబరు 28: యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని బీఎన్‌రావు ఫౌండేషన్ అధ్యక్షుడు బీఎన్‌రావు సూచించారు. గురువారం బోయినపల్లి గ్రంథాలయంలో బీఎన్‌రావు ఫౌండేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గ్రంథ పాలకుడు కముటం మల్లయ్యకు పోటీ పరీక్షలు, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా బీఎన్ రావు మాట్లాడుతూ, బోయినపల్లి మండలాన్ని దత్తత తీసుకుని దశల వారీగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఎన్‌రావు ఫౌండేషన్ సభ్యులు బీ గంగ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, గ్రామస్తులు కన్నం రాజు, మాడిశెట్టి శ్రీనివాస్, నరేందర్, పెగ్గెర్ల మహేందర్, లింగంపల్లి బాబు, కముటం వంశీ, ధరణి, కృష్ణవేణి, పాఠకులున్నారు.

విద్యార్థుల మరణాలపై విచారణ జరిపించాలి

- ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్‌కుమార్
- మరణించిన విద్యార్థులకు కొవ్వొత్తులతో నివాళి

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న ఏబీవీపీ బాధ్యులు

సిరిసిల్ల తెలంగాణ చౌక్, నవంబర్ 28 : గురుకుల హాస్టళ్లలో విద్యార్థుల మరణాలు, వారి సమస్యలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. గురుకుల హాస్టళ్లలో మరణించిన 51మంది విద్యార్థులకు సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు ఏర్పడి ఏడాది గడవక ముందే రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల హాస్టళ్లలో 51 మంది విద్యార్థులు వివిధ కారణాలతో మరణించడం ప్రభుత్వ చేసిన హత్యలుగా భావించాలన్నారు. విద్యార్థుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఇక్కడ జిల్లా కన్వీనర్ రాజురావు, ప్రశాంత్, రామకృష్ణ, అభిలాష్, కార్తీక్, మోహన్, నవీన్, భార్గవ్, ఈశ్వర్ తదితరులున్నారు.

కేసుల విచారణలో జాప్యం చేయద్దు

తెలంగాణ చౌక్, నవంబర్ 28: ప్రతి కేసుల విచారణలో జాప్యం చేయకుండా పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడేలా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం, అక్రమ రవాణా, జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, మధూకర్, శ్రీలత, ఎస్ఐలు, తదితరులున్నారు.

ప్రజాపాలనలో శవాలుగా మారుతున్న విద్యార్థులు

- ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్

తెలంగాణ చౌక్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు

వేములవాడ, నవంబర్ 28: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో విద్యార్థులు శవాలుగా మారుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో రోజురోజుకూ ప్రభుత్వ పాఠశాలల్లో పుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఆరోపించారు. విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తున్నదన్నారు. కుమ్రంభీం జిల్లా వాంకిడి ఘటనలో విద్యార్థిని శైలజ చనిపోయిన తరువాత కూడా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు లేకపోవడం సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. తక్షణమే సీఎం రేవంత్ సంఘటనలపై న్యాయ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కడరి శివ, నాయకులు ప్రభాస్, శివసాయి, విజేంద్ర, పవన్, సాయికుమార్, లక్ష్మణ్, ప్రవీణ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలి

వేములవాడ రూరల్, నవంబర్ 28 : ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వేములవాడ మండలం అగ్రహారం అంజన్న ఆలయ ఆవరణలో ఆర్యవైశ్యుల కార్తీక వనభోజన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బుస్స దశరథం, పట్టణాధ్యక్షుడు సిద్దంశెట్టి వేణు, జిల్లా కార్యదర్శి నాగరాజును, కాంగ్రెస్ నాయకుడు పిల్లి కనుకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనుకయ్య, విద్యాసాగర్, ఎర్రం రాజు, ఆగయ్య, ప్రభాకర్‌రెడ్డి, శేఖర్, రాంరెడ్డి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 4 వరకు కుటుంబ నియంత్రణ శిబిరాలు

సిరిసిల్ల టౌన్, నవంబర్ 28: జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో వసంతరావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేములవాడలోని ఏరియా హాస్పిటల్‌లో శుక్రవారం కుటుంబ నియంత్రణ శిబిరాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభిస్తారని తెలిపారు. ఇక్కడ వేములవాడ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ పెంచల య్య, డాక్టర్ రజిత, డాక్టర్ నయిమజ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

సిరిసిల్ల రూరల్, నవంబర్ 28: ప్రభుత్వ నిర్లక్ష్యంతో గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్ అన్నారు. తంగళపల్లి మండల కేంద్రంలోని గురువారం ఏర్పాటు చేసుకున్న విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు గతేడాదిగా ఫుడ్ పాయిజన్, విష పురుగుల కాటుతో చాలా మంది చనిపోయారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేసినా అధికారుల తీరులో మార్పు రాలేదన్నారు. ఇక్కడ నాయకులు మట్టె శ్రీనివాస్, నవీన్, వెంకటేశ్, అనిల్‌గౌడ్, రోహిత్‌సాయి, సంపత్, వినయ్, నిఖిల్, శ్రీకాంత్ తదితరులున్నారు.

యువకుడి మృతిపై విచారణ జరపాలని ఆందోళన

వీర్నపల్లి, నవంబర్ 28: మండలంలోని గర్జనపల్లికి చెందిన ఈసంపల్లి ఆశిష్ (19) గత నెల 1న అడవిపదిర శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, చికిత్స పొందుతూ బుధవారం మరణించిన విషయం తెలిసిందే. కాగా తమ కుమారుడి మృతికి కారణమైన అతని మిత్రులపై చర్యలు తీసుకోవాలని యువకుడి తండ్రి కనుకయ్య ఎస్పీ అఖిల్ మహాజన్‌కు దరఖాస్తు ఇచ్చారు. హైదరాబాద్ నుంచి అంబులెన్స్‌లో మృతదేహం స్వగ్రామానికి తీసుకురాగా, సుమారు 300 మంది గ్రామస్తులు ఆందోళన చేశారు. మృతి ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆరగంట సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎల్లాగౌడ్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. పోలీస్ బందోబస్తు మధ్య యువకుడి అంత్యక్రియలు నిర్వహించారు.

ఉద్యమ కళాకారులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

వేములవాడ టౌన్, నవంబర్ 28 : తెలంగాణ ఉద్యమ కళాకారుల సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కళాకారుల ఫోరం చేపట్టిన పాదయాత్ర గురువారం వేములవాడ చేరుకుంది. రాజన్న ఆలయంలో వారు పూజలు చేసి, కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ కళాకారులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, 200 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు, కార్యదర్శి పటోళ్ల సురేందర్‌రెడ్డి, ఓరుగంటి ఆనందం, మానకొండూర్ నియోజకవర్గ ఉద్యమకారుల అధ్యక్షు డు ఎడ్ల జోగిరెడ్డి, శానగొండ శ్రీనివాస్, ఎల్ల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చందుర్తి, నవంబర్ 28 : ఎన్గల్ గ్రామ పసుల రవి ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సెస్ సంస్థ ద్వారా మంజూరైన ఐదు లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. చెక్కు మంజూరు కు కృషి చేసిన సెస్‌చైర్మన్ చిక్కాల రామారావు, డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావుకు బాధి త కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, మా జీ సర్పంచ్ ఏనుగంటి శంకర్, నాయకులు తిరుపతి, పసుల ప్రణయ్ ఉన్నారు.

రాజన్న ఆలయంలో రద్దీ

వేములవాడ టౌన్, నవంబర్ 28 : రాజన్న ఆలయం గురువారం భక్తులతో రద్దీగా కనిపించింది. భక్తులు భక్తిశ్రద్ధలతో దీపారాధన చేశారు. కోడెమొక్కును తీర్చుకున్నారు. క్యూలో వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.16 లక్షల ఆదాయం సమకూరినట్లు, రాజన్నను దాదాపు 30 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

గురుకులాల్లో తనిఖీలు

వేములవాడ, నవంబర్ 28: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో మండల విద్యాధికారి బన్నాజీ కిచెన్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, పరిశుభ్రత తదితర అంశాలపై సూచనలు చేశారు.

ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 28: మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు గురువారం ట్రాఫిక్ నిబంధనల ప్లకార్డులు పట్టుకుని రోడ్డు వెంబడి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఇక్కడ పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ, రమాకాంత్, విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, ఉపాధ్యాయులు, డైరెక్టర్లు, విద్యార్థులున్నారు.

రెండోరోజూ రహదారి విస్తరణ కొలతలు

వేములవాడ, నవంబర్ 28: వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ కోసం గురువారం రెండోరోజూ అధికారులు కొలతలు తీశారు. రెవెన్యూ, ఇంజినీరింగ్, మున్సిపల్, సర్వే విభాగాల 16 మందితో కూడిన నాలుగు బృందాల అధికారులు ప్రధాన రహదారిలోని నివాసాలు, దుకాణాలను మరోసారి అంచనా వేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు నవీన్ కుమార్, మధు, సర్వేయర్లు మధుసూదన్, చామంతి, ఏఈలు గోవింద్, నర్మద, మయూరి తదితరులున్నారు.

చెకుముకి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

వేములవాడ, నవంబర్ 28: వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు చెకుముకి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి, హెచ్ఎం బన్నాజీ తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి ట్యాలెంట్ పరీక్షలో సీహెచ్ నందిని, ఎం అర్చన, ఓ చ